# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. గురువారం పిడివోసి సమావేశ మందిరంలో పోలీస్,నేషనల్ హైవే సంబంధిత శాకల అధికారులతో సమీక్ష సమావేవాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ రహదారి వెంట సర్విస్ రోడ్డు లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. మూల మలుపుల వద్ద రోడ్డుకి ఇరువైపుల ఉన్న మొక్కలను తొలగించాలని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సులను నిర్వహించాలని సూచించారు.అనంతరం డ్రగ్ కంట్రోల్‌పై నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు జిల్లాలో ఇప్పటి వరకు డి అడిక్షన్ సెంటర్‌ను సంప్రదించిన భాధితులు వారికి అందించిన కౌన్సిలింగ్, చికిత్స, నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఈవో,డిఈ,ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,పోలీస్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 27 జూన్, 2025 | పేజీలు : 08

# మాదకద్రవ్యాల అనర్థాలపై ప్రజల్లో అవగాహన



కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజానికి కలిగే అనర్థాలను గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పోలీస్, తదితర ప్రభుత్వ శాఖల తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఎన్సిసి కేడేట్లతో నక్కలగుట్ట నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అదాలత్ సర్కిల్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరగా ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం మాదకద్రవ్యాల దుర్వినియోగం ఇంతగా లేదన్నారు. సమాజానికి మహమ్మారిలా మారిన మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పాఠశాలల నుండే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు చెబుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాల భారీన పడినట్లయితే మళ్లీ వెనక్కు రాలేరని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకునే చర్యలతోనే మత్తు పదార్థాల నియంత్రణకు వీలు కలుగుతుందన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజాభివృద్ధికి ఉపయోగపడే ఒక డాక్టర్, ఇంజనీర్, క్రికెటర్, అధికారులను కోల్పోతామని, అందుకే యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులతో నిరంతరం వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, వారి అలవాట్లను గమనించాలన్నారు. ప్రస్తుత సమాజంలో అందరూ బిజీగానే ఉంటున్నారని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజు మాట్లాడుతూ వారికి ఉన్న ఇష్టాలను తెలుసుకోవాలని ఏం చేయాలనుకుంటున్నారనే విషయాలను తెలుసుకుని సకారాత్మక ఆలోచనా దృక్పథంతో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పిల్లలతో మాట్లాడటం ద్వారా ఇష్టాలు,లక్ష్యాలు తెలుస్తాయని , ఒకవేళ మంచికి భిన్నమైన ఆలోచనలు ఉన్నట్లయితే వాటిని ఆపే అవకాశం లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతోనే సమాజంలో మార్పు కు పునాది వేయగలుగుతామన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఎంతో ముఖ్యమైనది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు,సిఐ రంజిత్ కుమార్,ఎస్సైలు ఫణి ప్రకాష్,గాలిబ్, ఎన్ఎస్ రెడ్డి, ఆర్ చారి,ట్రాఫిక్ సిబ్బంది రియాజ్, సునిత, అశ్విని,పావని, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి

# యువత ఉద్యమించాలి




కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** డ్రగ్స్ రహిత సమాజం కోసం యువ ఉద్యమించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ పిలుపునిచ్చారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్య, పోలీస్ శాఖల ఆద్వర్యంలో సంయుక్తంఆ అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవాన్ని పురష్కరించుకొని భారీ ర్యాలీ నిర్వయించారు. డిసిపి రాజమహేంద్రనాయక్, ఏఎస్పి పండరి నితిన్ చేతన్‌తో కలిసి పచ్చ జెండా ఊరి కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కామాక్షీ పంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.జ యువత డ్రగ్స్ రహిత సమాజం కోరుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి యుద్ధ సైనికుడుగా సమరం సాగించాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంతో ప్రజలందరు బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగిస్తున్న వారి వివరాలు తెల్ల కాగితంపై రాసి పోస్ట్ బాక్స్‌లో వేయాలన్నారు. ట్రాఫికింగ్ దినోత్సవాని కూడా జరుపుకుంఆమని, పిల్లలు, మహిళలు అక్రమ రవాణా కాకుండా అనుమానితుల వివరాలు తెలియజేస్తూ నిరంతరం అప్రమత్తతో ఉండాలన్నారు. డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణలో పోలీసు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని, పాఠశాల స్థాయి నుండే డ్రగ్స్‌పై అవగామన పొందాలని, తద్వారా డ్రగ్ రహిత సమాజాన్ని చూడగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్సీ, జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్‌రావు, సిఐ దామోదర్‌రెడ్డితో పాటు పలు శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మహిలలు పాల్గొన్నారు.

# క్రెచ్ సెంటర్‌లపై స్పష్టతనివ్వాలి

## నిర్వాణ బాధ్యత అంగన్‌వాడీ టీచర్లకు ఇవ్వాలి
## స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కకు వినతి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** క్రెచ్ సెంటర్ల నిర్వహణ బాధ్యత అంగన్‌వాడీ టీచర్స్‌కు ఇవ్వాలని, అదనంగా ఒక ఆయాను నియమించాలని సిఐటియూ ఆధ్వర్యంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. క్రచ్ సెంటర్ల వలన అంగన్‌వాడీ సెంటర్లకి అంగన్‌వాడీ టీచర్ల ఉద్యోగానికి ఏ విధమైన ఇబ్బంది ఉండదని సీతక్క హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఫ్రీ స్కూల్ చెబుతున్నారని మరోవైపు కొత్తగా అంగన్‌వాడీ సెంటర్లలోనే మూడు సంవత్సరాలలోపు పిల్లలకు ఆలనా పాలన పేరుతో క్రచ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ సెంటర్లకు సిఐటియూ వ్యతిరేకం కాదని కానీ కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని అన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా మూడు సంవత్సరాల పైబడిన పిల్లలు ప్రాథమిక పాఠశాలలకు వెళ్ళాలని, మూడు సంవత్సరాలలోపు పిల్లలు క్రచ్ సెంటర్లకు వెళ్ళాలని నిబంధనలు ఉన్నాయని అన్నారు. దీని వలన అంగన్‌వాడీ సెంటర్లలో ప్రీ స్కూల్ ప్రశ్నార్థకం అవుతుందని, అంగన్‌వాడీ టీచర్లకు ఉద్యోగ భద్రత ఉండదనే ఆందోళన నెలకొందని అన్నారు. దీనిపైన ప్రభుత్వం స్పష్టత నివ్వాలని అన్నారు. అందుకే క్రెచ్ సెంటర్లు ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి ప్రతి సెంటర్‌లో అదనంగా ఒక ఆయాను నియమించి అంగన్‌వాడీ టీచర్లకే నిర్వహణ బాధ్యతను ఇవ్వాలని అన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం లాంటి మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. ఇప్పటికే ఉన్న సెంటర్లలోనే మౌళిక వసతులు లేక ఇబ్బంది పడుతుంటే కొత్తగా క్రెచ్ సెంటర్లను మౌళిక వసతులు కల్పించకుండా తెరవడం వలన ఉపయోగం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కె సమ్మక్క, భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి, అలివేలు, పాల్గొన్నారు.



# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/తొర్రూరు:** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిశోర్ అన్నారు. ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరంల ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనార్థాల గురించి డీఎస్పీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. యువత మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్యత్ చిన్నాభిన్నం కావడంతో పాటు సమాజంలో అభాసుపాలు అవుతారని అన్నారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100, 1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు దొనికెన కుమారస్వామి, సీఐ గణేశ్, ఎస్ఐలు ఉపేందర్, రాంజీనాయక్, రమేశ్, క్రాంతికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపిలో భారీ చేరికలు



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేశ్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రాంమోహన్‌రెడ్డి సమక్షంలో పలు పార్టీల నుంచి బీజేపీ పార్టీలో భారీగా చేరారు. పట్టణ కేంద్రంలోని సాయినగర్‌కు చెందిన బాలాజీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు నర్కుటి సంతోశ్‌తో పాటు మహిళ అధ్యక్షురాలు నర్కుటి పద్మ సంతోశ్, తూర్పాటి సతీశ్, కార్యదర్శి తూర్పాటి రవళి, కిన్నెర సాంబ, సరిత, ముత్యాలమ్మ, యూత్ ప్రెసిడెంట్ సాకేత్, సాయి, ప్రణీత్, విజయ్, శ్రీను తదితరులు పార్టీలో చేరగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంమోహన్‌రెడ్డి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందన్నారు. నరేంద్రమోడీ నాయకత్వం పట్ల ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున బీజేపీ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌నాయక్, తొర్రూరు రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా ఎస్టీ మోర్చా కార్యదర్శి రాజ్‌కుమార్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పప్పుశెట్టి సంతోశ్, ఉపాధ్యక్షులు నర్కుటి చలపతిరాజ్, నాయకులు సీహెచ్.విజయ్ కుమార్, రాజు, శివ, మెండీస్, సాయి ముఖేశ్, సునీల్, సాయిగణేశ్, సతీశ్, సాంబ, రవళి, సంతోషి, కోటేశ్, సుశాంత్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో విద్యార్థుల నమోదు పై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎంఈవోలతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో గత, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎంతమంది విద్యార్థుల నమోదు జరిగిందనే వివరాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గురించిన సమాచారాన్ని జిల్లా విద్యా శాఖాధికారి వాసంతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికల గురించి ఇంటర్మీడియట్ విద్యా శాఖ సూపరిఎంటెండెంట్ చంద్రమౌళి జిల్లా కలెక్టర్ కు వివరించారు.అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎంత శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతిలో చేరారు, ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంతమంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకులాలకు వెళ్లారనే వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ ను మూడు వేలు పెంచాలన్నారు. తక్కువ ఎన్ రోల్మెంట్ ఉన్న మండలాల్లో విద్యార్థులు ఎక్కువ నమోదు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, సీఎంఓ సుదర్శన్ రెడ్డి,ఏఎస్సీ రఘు చంద్ర రావు, వివిధ మండలాల ఎంఈఓ లు, సంక్షేమ అధికారులు, సిడిపిఓలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఆంధ్ర జ్యోతి సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై దాడి అని నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామంలో శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించి జరిగిన విషయాల గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు రథసారథులు అయిన జర్నలిస్టులపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. నిరుపేదల బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న జనం నేత జనం కోసం పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం పద్ధతి కాదన్నారు. ప్రజల పక్షాన మాట్లాడుతున్న జర్నలిస్టులపై దాడి చేయడం అజ్ఞానానికి అవివేకానికి నిదర్శనమని అన్నారు. ప్రజల పక్షాన నిలబడుతున్న జర్నలిస్టులపై దాడులు ప్రశ్నించే గొంతుకను మూసివేయాలని అనుకోవడం అవివేకమని నిదర్శమని ముంజాల అన్నారు. ఆయన వెంట విద్యావంతుల వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాదండి దేవేందర్, ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు దొనికెల లత, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకులు పావురాల బిక్షపతి, గుట్టమీది ముసలయ్య, ఆయల ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# కెయు టెక్నికల్ యూనియన్ నాయకులకు సన్మానం




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయంలోని కేయూ టెక్నికల్ యూనియన్ ఆఫీసులో గురువారం ఇటీవల జరిగిన ఎన్నికలలో నూతనంగా ఎన్నుకోబడిన క్లాస్ ఫోర్త్ యూనియన్ నాయకులను కేయూ టెక్నికల్ యూనియన్ ఆఫీసులో సన్మానించారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉద్యోగుల సమస్యలపై పోరాడాలని సూచించారు. పి ఆర్ సి విషయంలో ప్రతి ఒక్క యూనియన్ బాధ్యత యుతంగా ఉండాలని తెలిపారు. యూనియన్ నాయకులు స్వంత వైఖరి విడనాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పి. గుమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బొక్క మొగిలి, ఉపాధ్యక్షుడు పి. అంకుస్, ఎన్. ఐలయ్య, తిరుమల్ సింగ్, పాషా,మల్లి కాంబ లను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. రాము,మెట్టు రవి , వి నందయ్య,వై రవికుమార్ వి ప్రేమసాగర్ వై బాబు తదితరులు పాల్గొన్నారు.

# 30న రాష్ట్రస్థాయి కవులు, కళాకారుల సదస్సు




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** జూన్ 30న హైదరాబాద్ లో కవులు, కళాకారుల రాష్ట్ర సదస్సు జరుగుతుందిన ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కేతరాజు ఉప్పలయ్య తెలిపారు. గురువారం వరంగల్ శివనగర్ తమ్మెర భవన్ లో తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ ఉమ్మడి జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశముకు ముఖ్య అతిథులుగా కేతరాజు ఉప్పలయ్య హాజరై మాట్లాడుతూ జూన్ 30న ఉదయం 10:00 గంటలకు హైదరాబాద్ బషీర్ భాగ్ ప్రెస్ క్లబ్ లో సమగ్ర సాంస్కృతిక విధానం ప్రకటించాలని రాష్ట్ర స్థాయి కళాకారుల సదస్సు జరుగుతున్నదన్నారు. ఈ సదస్సులో కవులు కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, కళాకారులకు గుర్తిపు,హెల్త్ కార్డులు, ఉద్యమకళాకారులకు సారధిలో ఉద్యోగాలు, ఉద్యోగభద్రత, పిల్లల చదువులకు, ప్రయాణాల్లో రాయితీలు , ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కళాకారుల కోటా, క్రీడాకారుల మాదిరిగా కళాకారులకు సముచిత స్థానం కల్పించాలని కోరడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో కళాకారులు కళలు ప్రదర్శించే విధంగా అన్ని సదుపాయాలతో ఆడిటోరియాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా కళాకారులు, వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు గన్నారపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర క్రిష్ణ, జన్ను రాజు, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టెపాక రవి, వసుకుల భరత్, ఉపాధ్యక్షురాలు మమత, కేదాసి రమేష్, మహిపాల్, జిల్లా కార్యదర్శి ఎండి మున్ని, కోయిల సాంబలక్ష్మి , పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని 23వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణ కార్యక్రమాన్ని, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ ధర్ గారి ఆదేశాల మేరకు 23వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాళీ స్థలంలో ముగ్గు పోసి ఇంటి నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ యెలుగం లీలావతి సత్యనారాయణ, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంత్రి కమలాకర్ నేత దొంతుల రాజేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ను వ్యతిరేకిస్తూ విద్యార్థులతో ర్యాలీ

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఎక్సైజ్ సీఐ నర్సంపేట నరేష్ రెడ్డి, నెక్కొండ స్టేషన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ ,ఎక్సైజ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సంయుక్తంగా విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వల్ల జీవితాలు ఎలా నాశనం అవుతాయో వివరిస్తూ వారికి ఒక అవగాహన కల్పించారు. అనంతరం మత్తు పదార్థాలను వ్యతిరేకిస్తూ మండల కేందంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అక్బర్ ఎక్సైజ్ కానిస్టేబుల్స్ లింగేశ్వర్ గుప్తా , విద్యార్థిని విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష ,ఇద్దరికీ జరిమానా

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఏప్రిల్ మొదటి వారంలో వాహన తనిఖీలు చేస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న పర్వతగిరి మండలం చింత నెక్కొండ కు చెందిన పత్తిపాక మనోజ్ కుమార్ పోలీసులకు పట్టుబడగ అతను అతిగా మద్యం సేవించి వాహనం నడుస్తున్నట్లు నిర్ధారణ చేసి నర్సంపేట కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వెయ్యి రూపాయల జరిమానా తో పాటు ఐదు రోజుల సాధన జైలు శిక్ష విధించారు. మరో ఇద్దరు వ్యక్తులకు 2,500 చొప్పున జరిమానా విధించారు.

# మాదకద్రవ్యాల వాడకంతో భవిష్యత్తు అంధకారం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** మాదక ద్రవ్యాల వాడడం వలన జీవితాలు అంధకారం అవుతాయని ములుగు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం 2025 సందర్భంగా గురువారం బండారుపల్లిలోని తెలంగాణ బాలురుల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు అనే నివాదంతో ముందుకు పోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మొదలు ధూమపానం, మద్యపానంతో సరదాగా మొదలై మారకద్రవ్యాల అలవాటుకు దారి తీస్తుందని వివరిస్తూ సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలకు గురవుతాయని, మాదక ద్రవ్యాలు మొదట వ్యక్తి యొక్క మెదడును ప్రభావితం చేసి పనిచేసే శక్తిని కోల్పోవడం పనిచేయాలని ప్రేరణ తగ్గిపోవడం, బరువు, తగ్గడం, శరీరం పెరగకపోవడం, కళ్లు ఎరుపు కావడం, ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ రావడం మొదలగు అనారోగ్యాలకు దారితీసి మానసిక ఆందోళనను కలిగించి తమకు తామే గాయపరచుకోవడం లేదా ఇతరులను గాయపరచడం దొంగతనాలు చేయడం మొదలగు దుర్వాసనలకు గురవుతారని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైక్రియాసిస్ట్ డాక్టర్ నమ్రత, దేవులపల్లి సైకాలజిస్ట్ కిరణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ అమృత రెడ్డి, రంజిత్ కుమార్, సృజన, ప్రణీత, రజినీ, విజేందర్, పాఠశాలల కళాశాలల విద్యార్థులు పాల్గన్నారు.

# విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని పాలకుర్తి సీఐ జానకీరామ్ రెడ్డి అన్నారు. యాంటి డ్రగ్ వారోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు విద్యార్థులతో ర్యాలీ చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డ్రగ్స్ గురించి అవగాహన కలిగించుకోవడంతోపాటు ఇతరులు కూడా దానికి బానిస కాకుండా వారికి కూడా అవగాహన కలిగించాలన్నారు. డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే 1908 నెంబర్‌కు ఫోన్‌చేసి తెలపాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు దూలం పవన్‌కుమార్, లింగారెడ్డి, ఎంఈవో నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా డిమాండ్ చేశారు. గురువారం ఐద్వా జిల్లా కమిటీ సమావేశం ఇర్రి ఆహాల్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ప్రతి గ్రామానికి పది, ఇరవై ఇళ్లు మంజూరు చేసి కార్యకర్తలు మాత్రమే ఇచ్చారని, దీనిపై రీ సర్వే చేయాలన్నారు. అనేక ఆంక్షలు పెడుతుతూ పేదలకు ఇళ్లు ఇవ్వడం లేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కూడా తప్పక జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు మోకు భవాని, పందిళ్ల కళ్యాణి, జిల్లా కమిటీ సభ్యులు రాపర్తి రజిత, ఎర్ర అనిత, కస్తూరి కవిత, నక్క పూలమ్మ పాల్గొన్నారు.

# కామ్రేడ్ రవి కుటుంబాన్ని పరామర్శించిన విలేకర్లు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడువుల్లో ఇటివల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ కుటుంబ సభ్యులను ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బొంగోని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకర్లతో గాజర్ల రవి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో ప్రెస్‌క్లబ్ ప్రధానకార్యదర్శి గొల్లపెల్లి సంతోష్, ఉపాధ్యక్షుడు అంబుల కుమారస్వామి, కోయ్యల రాములు, గండు నరేష్, నేరేళ్ల ఓంనారాయణ, బొంగోని తిరుపతి, దొడ్డ వినయ్, కన్నూరి రమేష్,పోషాల నరేష్, దేవేందర్ పటేల్, రొంటాల సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రురాలి కుటుంబానికి తోటి మిత్రులు గురువారం ఆర్థిక సహాయం చేశారు. రాయపర్తి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005–06 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన ఐత రజిత తల్లి కొమురమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందింది. తోటి మిత్రులు దశదిన కర్మ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.9వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాచర్ల పరమేశ్వర్, సురేష్, మహేశ్వరి, రాజు, రాజేష్, రవీందర్, అనిత, పాల్గొన్నారు.

# కెయు హాస్టల్ డైరెక్టర్ వెంటనే రాజీనామా చేయాలి




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ లో విద్యార్థుల సమస్యలు పట్టించుకోని హాస్టల్ డైరెక్టర్ వెంటనే రాజీనామా చేయాలనీ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఎల్తూరి సాయికుమార్ డిమాండ్ చేశారు. గురువారం కేయూలోని హాస్టల్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పాటు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు చెప్పిన పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడ పోతున్నాడని అన్నారు. వర్షాకాలం సందర్భంగా విద్యార్థుల హాస్టల్ పరిసరాల్లో చెట్లు ఉండడంతో,దోమలు,ఈగలు వాలుతున్నా పట్టించుకోవడం లేదని, అదేవిధంగా నిన్న గాక మొన్న పోతన హాస్టల్లో మహిళా విద్యార్థులకు ఎలుకలు కరిసిన వైనాన్ని కూడా ఇంతవరకు బయటికి తీయకపోవడానికి ప్రధాన కారణం హాస్టల్ డైరెక్టర్ అని అన్నారు. హాస్టల్ డైరెక్టర్ పదవి బాధ్యతలు స్వీకరించినప్పటినుండి ఇప్పటివరకు ఏ ఒక్క హాస్టల్ కూడా తనిఖీ చేయకుండా, విద్యార్థులతో ముఖాముఖి కాకుండా తను ఒంటెద్దు పోకడను ఒక విద్యార్థిగా, విద్యార్థి సంఘా నాయకునిగా తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులే చదువుకుంటారని, అలాంటి వారు చదువుకోవడానికి వస్తే ఈ ఎలుకలు, ఈ దోమలు,ఈగలు, భోజనం సరిగా ఉండకపోవడం, అదే విధంగా విద్యార్థులకు పడుకోవడానికి సరైన సౌకర్యం లేకపోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హాస్టల్ డైరెక్టర్ మీద విచారణ కమిటీ వేసి తక్షణమే పదవి నుంచి తొలగించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ కాకతీయ యూనివర్సిటీ నాయకులు ప్రణయ్, రవి,తేజ, పవన్, రాహుల్, సురేష్ పాల్గొన్నారు.

# 9న ఉద్యోగుల హక్కుల సాధనకై నిర్వహించే మహాధర్నా




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** 2025 జులై 09న దేశ వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల హక్కుల సాధన కై నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అల్లం అప్పయ్యకు గురువారం సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ తో కలిసి ఆయన మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్(ఎన్ హెచ్ ఎం) లో 78 రకాల క్యాడర్స్ లో ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారందరికీ ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక, ఉద్యోగుల సమస్యల పైన శాశ్వత పరిష్కారం కొరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధన్, యోగానంద చారి, పరికిరాల రమేష్ , బత్తుల విష్ణుమూర్తి,ఆచంట అభిషేక్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని ఏంపేడు గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య తండ్రి కొలిపాక దాస్, మాజీ వైస్ ఎంపిపి సట్ల కొంరయ్య తల్లి సట్ల అమృతమ్మల అకాల మరణం తెలుసుకొని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి వారి పార్థివ దేహలపై పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి,మాజీ ఎంపిపి బండెల నరేష్,ఆకునూరి తిరుపతి,మాజీ సర్పంచ్‌లు ఉద్దమారి మహేష్ యాదవ్,నేరేళ్ళ శ్రీనివాస్,ఉమేందర్ రావు,పొన్నం చంద్రయ్య,గువ్వాడి లక్ష్మన్,ప్రభాకర్ రావు,పాల శంకర్,దేవేందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణలు తల్లిదండ్రుల పాత్ర కీలకం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మత్తు పదార్థాలు నివారణలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు అన్నారు. గురువారం అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని డా॥ బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి ప్రొఫసర్ జయశంకర్ విగ్రహం వరకు నిర్వహించిన అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ ర్యాలీ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ భూతాన్ని సమాజం నుండి తరిమేయాలని పిలుపునిచ్చారు. తల్లి దండ్రులు పిల్లల అలవాట్లును నిశితంగా గమనించాలని, డ్రగ్స్ కు అలవాటుపడ్డ వారిలో వచ్చే మార్పులను గుర్తించడం సులువైన పని అని అన్నారు. ఇంటి నుండే మార్పు మొదలవ్వాలని తెలిపారు. డ్రగ్స్ భూతాన్ని తరిమేయడంలో సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను కానీ పోలీసు శాఖను సంప్రదించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, డ్రగ్స్ ను తరిమేయడంలో ప్రతి ఒక్కరి బాగస్వామ్యం అవసరమని అన్నారు. మత్తుపదార్థాల నిర్మూలన కోసం కఠిన నిర్ణయాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్, అడీషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి.అఖిల, అడీషనల్ కలెక్టర్ లు పి.అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి, అడీషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, సింగరేణి జి.ఎం.రాజేశ్వర్ రెడ్డి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, విద్యా శాఖ అధికారి రాజేందర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, న్యాయవాదులు, విద్యార్థులు, పోలీసు అధికారులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు విద్యార్థినులకు అడ్మిషన్స్ రిజిస్ట్రేషన్ దరఖాస్తు గడువును ఈనెల 28 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, వరంగల్ వెస్ట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత తెలిపారు. కళాశాలలో బీ.కామ్ ( సిఎ, జనరల్), బీఎస్సీ (బీజెడ్‌సి, ఎంజెడ్‌సీ, ఎంపీసిఎస్, ఎంసీసీఎస్, ఎంఎస్‌టిసిఎస్), బిఎ కోర్సులలో ప్రవేశాలకు అవకాశం ఉందని తెలియజేశారు. ఆసక్తి కలిగినటువంటి విద్యార్థులు ఈనెల 28 వ తేదీ వరకు దోస్తు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు .

# మాదకద్రవ్యాల వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

**ప్రజాపక్షం/వేలేరు :** మాదకద్రవ్యాల వాడకంవలనకలిగే నష్టాల గూర్చి గురువారం వేలేరు మండలకేంద్రంలోని జిల్లాప్రజాపరిషత్ పాఠశాలలో మండలంలోని వివిధపాఠశాలల విధ్యార్థులకు వేలేరు ఎసై ఎ సురేష్ ఆద్వర్యంలో వ్యాసరచన పోటీ పరీక్షను నిర్వహించి ప్రథమ.ద్వితీయ,తృతీయ స్థాయిలో విజేతలైన వారికి బహుమతులను అందించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅథిథులుగా ఎంఆర్ఓ కోమి,ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,మండలవిధ్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి తదితరులు హాజరై మాదకద్రవ్యాల వాడకం గూర్చి కలిగే నష్టాలను వివరించారు.కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విధ్యార్థినీ,విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం పర్యటన

**ప్రజాపక్షం / వేలేరు :** కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల పారిశుద్ధ్య స్థిగతులు,బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన,మరుగుదొడ్ల నిర్వహణ,ప్లాస్టిక్ వాడకం గూర్చి స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్రం సర్వేలో బాగంగా గురువారం కేంద్ర బృందం సభ్యుడు మధు,ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న ఆద్వర్యంలో వేలేరు మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను,క్రిస్టియన్ సంస్థలు,ప్రభుత్వపాఠశాలలు,ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు,ప్రభుత్వ సంస్థలు,పలుగృహసముదాయాలను పరిశీలిండం జరిగింది.కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యుడు మధు,ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎంపిఒ భాస్కర్,ఎపిఒ విజయ,కార్యదర్శి రవిందర్,డాక్టర్ మమత,స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ అనిత,కారోబార్ పాల్గొన్నారు.

# కుటుంబానికి బియ్యం అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెతుకు బ్రహ్మయ్య తండ్రి మెతుకు ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పరామర్శించి 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి మధుకర్‌రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ రాంచందర్, యూసఫ్, ఎల్లస్వామి, రాము, ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు రంజిత్‌గౌడ్, కుమారస్వామి, పాల్గొన్నారు.

# బిసి వృత్తి కళాకారులను ప్రోత్సహించాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బిసి వృత్తి కళాకారులను ప్రోత్సహించాలని జిల్లా బిసి సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి రవీందర్ కోరారు. గురువారం ఆయనొక ప్రకటన చేస్తూ తెలంగాణ రాష్ట్ర వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బిసి వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన అమ్మక మహోత్సవం ఈ నె 25 నుండి హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రమం పక్కన ఐమాక్స్ సమీపంలో ప్రారంభించడం జరిగిందన్నారు. జూన్ 29వ తేదీ వరకు ఈ ప్రదర్శణ కొనసాగుతుందని ఈ ప్రదర్శణలో కుమ్మరి, కమ్మరి, చేనేత, గీత కార్మిక, మేదరి వడ్రంగి పూసల తదితర వృత్తులకు చెందిన ఉత్పత్తులు ప్రదర్శించబడి విక్రహించబడతాయన్నారు. వృత్తి ఆదారిత చేతివృత్తులకు ప్రోత్సాహం కల్పించడం కళాకారులలకు మార్కెట్ లభ్యత చేకూర్చడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జనగామ జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని బిసి వృత్తి కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలన్నారు.



## రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదల తొలగింపు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ బుచ్చిరాజు పల్లి రహదారిపై ముళ్ళ పొదలను తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. నిజాంపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నందిగామ నుండి బచ్చురాజ్ పల్లి కి వెళ్లే దారిపోడువునా ముళ్ల పోదలు రోడ్ పైకి వచ్చి వాహనాలకు ప్రజలకు రాకపోకలు ఇబ్బందికరంగా మారడంతో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజలు అనేక ప్రమాదాలకు గురికావడం వల్ల గమనించి తన సొంత ఖర్చులతో జెసిబి సహాయం తో ముళ్ళ పొదలను చెట్లను తొలగించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఆంజనేయులు, సత్యం, మహంకాళి నరేష్, గంగూలీ, రామచం ద్రం, రాజు, నక్క లింగం, మహంకాళి లిం గం, మహేష్, నాగరాజు, నక్క రాజు దు ర్గోల్ల లింగం, దాకోల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని అరికట్టాలి

ఎస్ఐ రాజేష్ వెల్లడి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** డ్రగ్స్ మహమ్మరిని పారద్రోలాలని నిజాంపేట స్థానిక ఎస్సై బి.రాజేష్ పేర్కొన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. యువత మత్తుకు బానిసై నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి

డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన:ఎస్ఐ సుభాష్ గౌడ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు ఎస్ఐ సుభాష్ గౌడ్ అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఎస్ఐ సుభాష్ గౌడ్ పోలీస్ సిబ్బందితో కలిసి కళ్ళకల్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. చెడు అలవాట్లు చేసుకుని కుటుంబ సభ్యులను రోడ్డున పడేయవద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నర్సింగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**ప్రజాపక్షం/రామాయంపేట, :** మాదకద్రవ్యాల నిర్మూలనపై గురువారం విద్యార్థులచే ఐసిడిఎస్ అధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ సృజన మాట్లాడుతూ ప్రస్థుత సమాజంలో డ్రగ్స్‌కు అలవాటు పడి యువత చెడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యసనాలకు బానిసలైన యువత వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. వారిని సరైన మార్గంలో నడిపించడానికి, మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలను ప్రజలకు తెలియచేయడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరం అన్నారు. మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు బాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈర్యాలీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు అంగన్‌వాడీ టీచర్లు పల్లె దేవలక్ష్మీ, ఎస్.పద్మ, శోభారాణి, ఎం.పద్మ, జమున, బాగ్యలక్ష్మీ, ఓ.పద్మ, ఈ.రాద, డి.పద్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు యువత భవిశ్యత్తును చిత్తుచేస్తుంది

జిల్లా కలెక్టర్ కె హైమవతి.



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** మత్తు పదార్థల బారిన పడిన యువత తమ బంగారు భవిశ్యత్తును చిత్తు చేస్తుందని దీనికి ప్రతి తల్లిదంద్రులు తమ పిల్లలపై దృష్టి చెట్టాలని వారు కూడ భాద్యత తీసుకొవాలని జిల్లా కలెక్టర్ కె హైమవతి సూచించారు. గురువారం అమె హుస్నాబాద్ పట్టణంలో అక్కన్నపేట చౌరస్తాలో అంతర్జాతీయ మారకద్రవ్యాల , అక్రమ రవాణ నిర్మూలణ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ హైమవతి, అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్‌తో కలిసి ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ముత్తపదార్థపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంతర్జాతీయ మారకద్రవ్యాల నిర్ములను కోసం 1987లో నిర్మూలన దినోత్సవాలను ప్రారంభించారని అమె అన్నారు. ప్రతి ఏటా జూన్ 26వ తేదీన ఈ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. దేశానికి పట్టు కోమ్మలైన నేటి యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. వారికి మత్తుపదార్థలతో కలిగే నష్టంలను తెలియజేశారు. జిల్లాలో ఎక్కడైనమత్తుపదార్థల సమచారం తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కొరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కెడం లింగమూర్తి, అర్డివో రామూర్తి, సి ఐ శ్రీనివాస్, జె ఏ సి నాయకులు, కవ్వలక్ష్మ రెడి, మేకల వీరన్నయాదవ్, వివిధ పాఠశాలల ప్రదానోపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పపాల్గోన్నారు.

# సొంతింటి కళను నెరవేరుస్తున్న ప్రభుత్వం

నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నిరుపేదల సొంతింటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింత కుంట, పెద్ద చింతకుంట, తండాలో పర్యటించి ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు వారు ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పేద ప్రజల కళ్ళలో ఆనందం కనిపిస్తుందన్నారు . తమ ఇంటికి భూమి పూజ చేసేందుకు రావాలని నిరుపేద ప్రజలు తమను స్వచ్ఛందంగా ఆహ్వానిస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క గ్రామానికి కూడా ఒక్క ఇల్లు మంజూరు చేసిన పాపాన లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, నాయకులు ఉదయ్ కుమార్, శ్రావణ్ కుమార్, అశోక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, బిక్షపతి గౌడ్, నరసింహారెడ్డి, ప్రభాకర్ బాల్‌రాజ్, నాగేష్, సత్య నారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ 84 శాతం పూర్తి

జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ గడువు 30 తేదీ వరకే ఉన్నదని, మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 84.33 శాతం బియ్యం పంపిణీ పూర్తి అయిందని, 520 రేషన్ షాప్ లో బియ్యం పంపిణీ కొనసాగుతోందని, ప్రతి రేషన్ కార్డు దారుడు తమ బయోమెట్రిక్ వేసి సన్న బియ్యం తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ గురువారం తెలిపారు. బి య్యం పంపిణీ గడువు ముగిసేలోపు మీరు మీ పక్కనున్న రేషన్ దుకాణానికి వెళ్లి మూడు నెలల బియ్యం తీసుకోవాలన్నారు. అదే విధంగా సన్న బియ్యం పంపిణీ తేది పొడగించబడదని వివరించారు.

## మాదకద్రవ్య రహిత.. సమాజ నిర్మాణం




**ప్రజాపక్షం/పాపన్నపేట:** మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పాపన్నపేట ఎస్సైసారా శ్రీనివాస్ గౌడ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు మోహన్ రాజ్, సుమన్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు పాపన్నపేట పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి, డ్రాక్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తహిసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో విష్ణువర్ధన్, పాపన్నపేట పోలీస్ సిబ్బంది, జూనియర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** యువత యాంటి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై మధుకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ గ్రామర్ స్కూల్ విధ్యార్థులకు యాంటి డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దొంతి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.డ్రగ్స్ తీసుకుంటే కలిగే అనార్ధాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## రూ. 20వేలతో నూతన బోరుమోటర్ అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలోని 12వ వార్డులో నీరు సరిగ్గా రాకపోయినందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఇసుగారి శ్రీనివాస్ రూ. 20వేల తన సొంత ఖర్చులతో నూతన బోరుమోటర్‌ను బిగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా ఇసుగారి శ్రీనివాస్‌ను అభినందించారు. కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వారాల గణేశ్, దావూద్, వర్రె మల్లేశ్, ఇసుగారి అరుణ్, వజ్జ శ్రీను, భూమేశ్, భిక్షపతి, వెంటేశ్, మధు, కమలయ్యగారి వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

## కొండాపూర్ సిఐగా సుమన్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం /కొండాపూర్ :** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎస్ సుమన్ కుమార్ గురువారం బాద్యతలు స్వీకరించారు. సంగారెడ్డి ట్రాఫిసీఐగా విధులు నిర్వహించిన సుమన్ కుమార్ కొండాపూర్ సీఐగా బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన సీఐ వెంకటేష్ సదాశివపేట సీఐగా బదిలీపై వెళ్లారు. నూతన సిఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కొండాపూర్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కె. సోమశ్వరి



**ప్రజాపక్షం /కొండాపూర్ :** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం నూతన ఎస్సైగా కె. సోమశ్వరి గురువారం భాద్యతలు చేపట్టారు. నూతన ఎస్సైకు స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇది వరకు అమీన్పూర్‌లో ఎస్సైగా బాద్యతలు నిర్వహించిన నూతనంగా కొండాపూర్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్దతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/కొహెడ:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ అన్నారు.గురువారం కొహెడ ఎంపిడిఓ కార్యాలయం వద్ద బిజెపి కొహెడ మండలశాఖ నేతృత్వంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అసలైన అర్హులకు ఇవ్వకుండా, పార్టీ సానుభూతి పరులకే అగ్రస్థానంలో ఇండ్ల మంజూరు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై మండిపడ్డారు.ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఖమ్మం వేంకటేశం, పిల్లి నర్సయ్య, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, చేను తిరుపతి, మ్యాకాల చంద్రశేఖర్‌రెడ్డి, తూటి బాపురెడ్డి, మ్యాకాల సురేందర్‌రెడ్డి, పెర్యాల సాగర్‌రావు, ఖమ్మం సతీష్, వేముల రమేష్, రామంచ రాంచంద్రరెడ్డి, నరాల శ్రీకాంత్, నాగు అజయ్, బానోత్ సురేష్, కంది సత్య నారాయణరెడ్డి, బండ సుమన్, ముంజ సాగర్, అనిల్, రాజురెడ్డి, రాజు చారి, చందు, మహేష్, సంపత్, సాగర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే హుస్నాబాద్ అభివృద్ధి

### జిల్లా గ్రంధాల చైర్మెన్ కేడం లింగమూర్తి



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** కాంగ్రేస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అందులో పొన్నం ప్రభకర్‌తోనే హుస్నాబాద్ విద్యాలయాల కేంద్రాంగా మారుతుందని దీన్ని జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అయన పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు హుస్నాబాద్ పట్టణానికి వస్తున్న మంత్రులతో చేపట్టె పలు అభివృద్ధి పనులకు అందరు సహకరించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అదే కాంగ్రేస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 15 నెల్లల్లో నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కాలేజి , మెడికల్ కాలేజి, ఏ టి సి సెంటర్‌ను, హుస్నాబాద్‌కు 250 పడకల ఆసుపత్రి మంజూరి చేయించిన ఘనత మాదని అన్నారు. నేడు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంబించాలని కేబినెట్ అదేశించిందని తెలిపారు. హుస్నాబాద్‌కు త్వరలో నైపుణ్య శిక్షణ కేంద్రం, కేంద్రీయ విద్యాలయం ఏర్పటుకు సన్నాహాలు చేస్తున్నరని తెలిపారు. ప్రభుత్వానికి భారం అని తెలిసిన రైతులకు రుణమాఫి చేశామనిఅలాగే రైతు భరోస 9వేల కోట్లా రూపాయలు ఇచ్చామని అన్నారు. ఈ సమావేశంలో సహకార సంఘం చైర్మెన్ శివయ్య, మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి, మండల పార్టి అధ్యక్షుడు చందు, చిత్తారి రవిందర్, కె సత్యనారయణ, తదిరులు పాల్గోన్నారు.

## కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** ప్రజా పాలన ,మీ సేవా కేంద్రాల ద్వారా అందిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలని , రేషన్‌షాపులను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని పౌర సరపరాలశాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో దాన్య సేకరణ ,సీఎంఆర్ డెలివరీ ,రేషన్ పంపిణి కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ 202324 రబీ సీజన్ కింద సిఎంఆర్ కింద బియ్యం పెట్టడం 94 శాతం లక్ష్యం పూర్తియ్యిందని మిగిలిన 6 శాతం సీఎంఆర్ పూర్తి చేయాలని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణి విదానం ఏలా సాగుతున్నది అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు, కలిగిన ప్రతి కుటుంబానికి నాణ్యమైన బియ్యం అందించాలన్నారు. ప్రజా పాలన మీ సేవా కేంద్రాల ద్వారా అందిన కొత్తరేషన్ కార్డుల దరఖాస్తులపై విచారణ తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అసలైన లబ్దిదారులకు ఆలస్యం లేకుండా కార్డులు జారీ చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీటీ సివిల్ సప్లై అధికారులు ,రేషన్ షాపులను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని నిబంధనలకు విరుద్దంగా పనిచేస్తున్న షాపులపై తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పరఫరాల శాఖ జిల్లామేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా సివిల్ సప్లై అధికారిని బాల సరోజ, సివిల్ సప్లై మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమీష్టి కృషితోనే డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణం

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సౌజన్య




**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు వికాలంగుల, వయో వృద్దుల సంక్షేమ శాఖ ,జిల్లా పోలీసు శాఖ (టిఎస్ఎన్ఎఎస్) వారి సంయుక్త నిర్వహణలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం ,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ సౌజన్య జిల్లా ఎస్పీ పరతోష్ ఫంకజ్ ముఖ్య అతిథిగాహాజరైనారు. ఈ సందర్బముగా జిల్లా న్యాయ సేవాదికార సంస్థ సెక్రటరీ సౌజన్య మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులు యువత మాదకద్రవ్యాలకు ,వ్యసనాలకు దూరంగా ఉండాలని, సంగారెడ్డి జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగ మారుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎవరైనా మాదకద్రవ్యాలను సేవిస్తున్న ,విక్రయిస్తున్న హెల్ప్‌లైన్ నెం 1908 పోన్ ద్వారా తెలియజేసి పోలీసు శాఖ వారికి సహకరించాలని తెలిపారు. అదనపు కలక్టర్ చంద్రశేఖర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆద్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో సంగారెడ్డి జిల్లా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు ,మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై చర్యలు తీసుకొని మాదక ద్రవ్య రహిత జిల్లాగా తయారు చేయుటకై కృషి చేస్తున్నామని తెలిపారు. సంగారెడ్డి జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాయే లక్ష్యంగా జిల్లా యంత్రాగం పని చేస్తుందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కె. లలితా కుమారి మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం ,అక్రమ రవాణా కు వ్యతిరేకంగా ఐక్యరాజ్యా సమితి తీర్మాణము మేరకు అంతర్జాతీయ దినోత్సవం 1989 నుండి ఏటా జూన్ 26 న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోహిబిణ్ అండ్ ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్ర జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారిణి డా. గాయిత్రి జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు జిల్లా యువజన ,క్రీడల శాఖ అదికారి ఖాసీంబేగ్, తారా డిగ్రీ కాలేజ్ అద్యాపకులు ,విద్యార్థులు మహిళా శిశు దివ్యాంగలు,వయో వృద్దులసంక్షేమ శాక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత



**ప్రజాపక్షం/కొహెడ:** పోరెడ్డిపల్లి గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల కోసం అని చెప్పుకుంటూ మూడు ట్రాక్టర్ల లోడ్‌తో పోరెడ్డిపల్లి గ్రామం నుండి హుస్నాబాద్, అక్కన్నపేట మండలంకు అక్రమంగా ఇసుకను తీసుకువెళ్తున్నారని నమ్మదగిన సమాచారంతో కొహెడ పోలీసులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు.ఈ సందర్భంగా కొహెడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ ఇసుక ట్రాకర్ల వ్యక్తులు మంద చంద్రమౌళి గ్రామం పోరెడ్డిపల్లి, ఆసర్ల వంశి గ్రామం పోరెడ్డిపల్లి, ఈరాళ రఫిక్ నాగసముద్రాల గ్రామంకు చెందిన వారని, తగిన చర్య నిమిత్తం కొహెడ తహసీల్దార్‌కు అప్పగించారని తెలిపారు.

## డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ



**ప్రజాపక్షం/కొహెడ:** కొహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ అభిలాష్ ఆధ్వర్యంలో గురువారం డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.కొహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూనియర్ కాలేజీ విద్యార్థులు, జెడ్పీహెచ్ఎస్ కొహెడ విద్యార్థులు, స్టాఫ్, మండల ప్రముఖులు, పోలీసులు కలిసి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,జూనియర్ కాలేజీ విద్యార్థులు, జెడ్పీహెచ్ఎస్ కొహెడ విద్యార్థులు, స్టాఫ్ మండల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## చక్కని విద్యను అందించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలి

### ఎంఇఒ బచ్చలి సత్తయ్య

**ప్రజాపక్షం/కొండపాక:** ప్రీప్రైమరీ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన సాగాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండలం రాయవరం ప్రాథమిక పాఠశాలలో బాలవాటిక పనిచేస్తున్న జయశ్రీ అనే ఉపాధ్యాయురాలు విద్యార్థుల కోసం అందించిన ప్యూరిఫై వాటర్ ఫిల్టర్‌ను ఎంఈఓ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు వాటర్ ఫిల్టర్‌ను బహుకరించిన జయశ్రీని అభినందించారు.చిన్నారులు ఆనందంగా పాఠశాలలకు వచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజుల, ఉపాధ్యాయులు, సీఆర్పీ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ పరిరక్షణ కరపత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** విద్యారంగం పరిరక్షణ కరపత్రిక ఆవిష్కరణనను ధూల్మిట్ట మండల విద్యాధికారి మీనాంజనేయులు చేతులమీదుగా డీటీఫ్ జిల్లా అద్యక్షులు దేవులపల్లి కిష్టయ్య ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీఫ్ జిల్లా అద్యక్షులు దేవులపల్లి కిష్టయ్య మాట్లాడుతూ, కామన్ స్కూల్ విధానాన్ని అవలంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఫ్ జిల్లా ఉపాద్యక్షులు బి.చంద్రబాను, కె. రాములు, డీటీఫ్ నాయకులు నర్సింహులు, మల్లేశం, ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, మహేష్, రాజు, రాజిరెడ్డి, పెంటయ్య, శ్రీనివాస్, తిరుపతి, రవి, సంపత్, రఫత్ తదితరులు పాల్గోన్నారు.

## టెంట్ హౌస్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండల టెంట్ హౌస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా జన్నారం పట్టణానికి చెందిన పల్ల శంకర్ ఎంపికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా మెంగని సదన్న, ప్రధాన కార్యదర్శిగా ముంజంపల్లి సాయి కుమార్, కోశాధికారిగా నిమిషకవి రాజేందర్, ఉపాధ్యక్షులుగా కందుల రాజేందర్, సామల్ల లక్ష్మీ రాజం, ప్రచార కార్యదర్శులుగా సంగ అంజిత్, తాటి రాజేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, సంఘంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తాం. సభ్యుల అభ్యున్నతికి, సంఘం అభివృద్ధికి నిబద్ధతతో ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల టెంట్ హౌస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాలీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/కెరమెరి :** కెరమెరి మండల మాలీ సంక్షేమ సంఘం నూతన కమిటీని గురువారం మండల కేంద్రంలోని సావిత్రి బాయి పూలే భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా కొట్రాంగే తిరుపతి, ఉపాధ్యక్షుడిగా మోహర్లే నాగేశ్ ఎంపికయ్యారు. కమిటీ సభ్యులుగా మోహర్లే శ్రీధర్, మందాడే శివరాం, కొట్రంగే పోశెట్టి, సోనులే సోము, మాండోర్ బాజీరావు, గౌత్రే శంకర్, అధే ముకుందరావు, మోహర్లే ధివంజీ, కోటరంగే చందు, చతరే దత్తు, మోహర్లే సుభాష్, మండోరే బాజీరావ్, కోటంగే హన్మంతు, అధే శంకర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిజేశారు. మాలీ కులస్తుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తాను అని పేర్కొన్నారు. తిరుపతిని నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్న సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెండే సాకారం, సెండే నారాయణ్, మోహర్లే శంకర్, కొట్రంగే హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి విద్యార్థిని అభినందించిన కలెక్టర్



**ప్రజాపక్షం /బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని వాసవి పాఠశాలకు చెందిన విద్యార్థి నిఖిల్ గౌడ్ ఐటీఐవల మాదకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విద్యార్థిని అభినందించి బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు.

# డ్రగ్స్ నిర్మూలనలో యువత పాత్రం కీలకం

### న్యాయమూర్తి అజయ్ ఉల్లాం



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** యువతను డ్రగ్స్ మత్తు పదార్థాల ఉచ్చు నుండి రక్షించడం, వారికి అవగాహన పెంచడం, ఆరోగ్యకర సమాజ నిర్మించడం లక్ష్యంగా రూపొందించిన ప్రత్యేక ఎజెండాను అందరితో పంచుకుంటున్నామని జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అజయ్ ఉల్లాం తెలిపారు. గురువారం సిర్పూర్ టి మండల కేంద్రంలోని స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు చిన్నతనం నుంచే మత్తు పదార్థాల భయంకర ఫలితాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అంశాన్ని విద్యా ప్రణాళికలో భాగంగా తీసుకొని, విద్యార్థుల మానసిక స్థితిగతులను సమర్థంగా నిర్మించేందుకు సమాజం ముందుకు రావాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ప్రవర్తనపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని, అనుమానం కలిగిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ రవాణా, విక్రయాన్ని అరికట్టేందుకు పోలీసులు, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పనిచేస్తున్నాయని, నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేసేలా చట్టాలను అమలు చేస్తున్నామన్నారు. డ్రగ్స్ నిర్మూలన అనేది కేవలం ప్రభుత్వం, పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. యువత తమ బాధ్యతను గుర్తించాలి, డ్రగ్స్ అనే మహమ్మారిని ఎదుర్కొనే ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐలు, ఎస్ఐలు కమలాకర్, సురేష్ కుమార్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోదీ పాలనలో అభివృద్ధి పథకాలు అనేకం

### బిజెపి నేత అమిరిశెట్టి



**ప్రజాపక్షం/మంచిర్యాల :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనలో పేదల సంక్షేమం, దేశ అభివృద్ధి దిశగా అనేక పథకాలు అమలు చేశారని బిజెపి గర్మిళ్ల జోన్ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజు కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం మంచిర్యాల కాలేజీ రోడ్‌లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దగల స్వామి వివేకానంద విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం ఉచిత రేషన్ పథకం (ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన), ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్లు (హర్ ఘర్ జల్ యోజన), సురక్ష భీమా యోజన, వీధివ్యాపారుల కోసం స్వనిధి రుణాలు, పంటలకు భీమా (ఫసల్ భీమా యోజన), రైతులకు ఏడాదికి 6,000 ఆర్థిక సాయం (కిసాన్ సమ్మాన్ నిధి), ఆరోగ్య సేవలకు ఆయుష్మాన్ భారత్ కార్డ్ వంటి పథకాలతో కేంద్రం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచింది'' అని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి మేరడికొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల్ల మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడుఆకులఅశోక్‌వర్ధన్, తదితరులు పాల్గొన్నా రు.

# గంజాయి రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి




**ప్రజాపక్షం /జన్నారం :** భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, గంజాయి రహిత సమాజ నిర్మాణం కోసం నేటితరం బాధ్యతగా వ్యవహరించాలని జన్నారం ఎస్ఐ అనూష పేర్కొన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసుల ఆధ్వర్యంలో బాలుర పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వద్దు, జీవితం ముద్దు' అనే నినాదంతో బస్టాండ్ వరకు విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనూష మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుండి తరిమికొట్టాలి. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి.

మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఉన్నత లక్ష్యాలతో సక్రమ దిశగా ముందడుగులు వే యాలని, మెరుగైన సమాజ నిర్మాణానికి యువతరం ప్రేరణగా మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, పిఇటి యాకూబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఐ, ఎస్ఐలను కలిసిన మాలీ సంఘం నూతన కమిటీ



**ప్రజాపక్షం/ కెరమెరి :** ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు సహకరించాలని సిఐ సత్యనారాయణ, ఎస్ఐ మధుకర్ కోరారు. కెరమెరి మండల మాలీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు గురువారం పోలీస్ స్టేషన్‌లో సిఐ, ఎస్ఐలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు కోట్రాంగే తిరుపతి, ఉపాధ్యక్షుడు నగేష్, కమిటీ సభ్యులు శ్రీధర్, శివరాం, బాజీరావు, బాలాజీ, సాకారం, సోనేరావు తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో బుధవారం బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శిగా ఉప్రే విజయ్, సమాజ అధ్యక్షులుగా శ్యాం రావు లహాజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సమావేశం నిర్వహించి, నూతన బాధ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో మాట్లాడిన వారు, జులై 10 నుండి ప్రారంభమయ్యే వర్ష వాస్ కార్యక్రమాన్ని అందరూ కలసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వర్ష వాస్ ప్రారంభ రోజైన జులై 10న బుద్ధునితో ప్రయాణం అనే తెలుగు నాటికను వాంకిడి మండల కేంద్రంలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మాహుల్కర్, గౌరవ అధ్యక్షుడు జై రామ్ ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు ,నాయకులు , సమాజ అధ్యక్షుడు రాజేశ్వర్ ఉప్రే, సిద్ధార్థ యువజన సంఘ నాయకులు మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

**ప్రజాపక్షం/హాజీపూర్:** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అభ్యాసానికి తోడ్పాటుగా ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని మండల విద్యాధికారి తిరుపతిరెడ్డి తెలిపారు. గురువారం హాజీపూర్ మండలంలోని బాబా నగర్ మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఈ విద్యా సంవత్సరం నుండి ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. అందరూ ఈ నోట్ బుక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత నోట్ బుక్స్ అందడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, సంగీత పాల్గొన్నారు.

## రోడ్లపై పశువుల నియంత్రణ

### ఎస్ఐ కమలాకర్ హెచ్చరిక

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** ప్రధాన రోడ్లపై పశువులు తిరుగడం వల్ల ప్రమాదాలకు దారి తీయవచ్చని, వాటి యజమానులు బాధ్యతతో వ్యవహరించాలని సిర్పూర్ టి ఎస్ఐ కమలాకర్ హెచ్చరించారు. గురువారం సిర్పూర్ టీ మండల కేంద్రంలో రోడ్లపై సంచరిస్తున్న పశువులను గమనించిన ఎస్ఐ సంబంధిత యజమానులకు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ, పశువులను రోడ్లపై వదిలేయడం వల్ల ప్రజలకు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. రోడ్లపై సంచరించే పశువుల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశముందని, పశువులను నియంత్రణలో ఉంచకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు అని పేర్కొన్నారు. అజాగ్రత్త కారణంగా అపాయం లేదుకొనే పరిస్థితులు ఏర్పడకముందే యజమానులు జాగ్రత్త వహించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### ఎస్ఐ మేకల సంతోష్ పిలుపు



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్న సంకల్పంతో నేటితరం గంజాయి రహిత సమాజ నిర్మాణానికి నడుం బిగించాలన్నారు శ్రీరాంపూర్ ఎస్ఐ మేకల సంతోష్. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఐటిఐ విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వద్దు – జీవితం ముద్దు అనే నినాదంతో బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మేకల సంతోష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రూపంలో సమాజంలో పెరుగుతున్న మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలి. యువత అసాంఘిక చర్యలకు దూరంగా ఉండి, మత్తు పదార్థాలకు బానిసలవకుండా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి. పోలీసు సిబ్బంది, ఐటిఐ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్కూల్‌ను మూసివేయాలి

భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు




ప్రజాపక్షం/పిట్లం:పిట్లం మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలను వెంటనే మూసివేయాలని కోరుతూ భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు మండల విద్యాశాఖ అధికారికి గురువారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు అర్బాస్ ఖాన్ మాట్లాడుతూ వారు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పిట్లంలో ఏర్పాటు చేసిన ఢిల్లీ పబ్లిక్ పాఠశాల పబ్లిక్ అనే పేరు తోక తగిలించి విద్యార్థుల తల్లి తండ్రులను మోసం చేస్తున్నారని, ఇష్టానుసారంగా ఫీజులు వసూల్, పుస్తకాలు, టై, బెల్టు వ్యాపారం చేస్తున్నారన్నారు. మౌళిక వసతులు కల్పించకుండానే నిర్వహిస్తున్న ఈ పాఠశాల అనుమతిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్లం ఇంచార్జీ శేఖర్, ప్రసన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

## తండాల బాటపట్టిన విద్యాశాఖ అధికారి

ప్రజాపక్షం/నిజాంసాగర్:మహ్మద్‌నగర్ మండల విద్యాశాఖ అధికారి అమర్‌సింగ్ విద్యార్థుల కొరకు గురువారం మండలంలోని ఆయా తాండాల బాట పట్టారు. తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవితకు బాటలు వేయాలని తల్లితండ్రులను కోరారు. మండలంలోని కొనాతాండా, నడిమితాండా, గిర్నితాండా పాఠశాలల ప్రధానోపాధ్యాయిని లక్ష్మి తో కలిసి తాండాలలో పర్యటించారు. పలువురు విద్యార్థుల తల్లితండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలతో పాటు సన్నబియ్యం, రుచికరమైన కూరగాయలతో నాణ్యమైన భోజనం పెట్టి వారి ఆరోగ్యవంతులుగా ఉండేలా చర్యలు చేపట్టిందని, ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను బడికి పంపించాలని కోరారు. అనంతరం కొనాతాండా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాండాపెద్దలు సవాయిసింగ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థినికి కలెక్టర్ ప్రశంసలు

ప్రజాపక్షం/నిజాంసాగర్:మాదక ద్రవ్యాల వలన కలిగే చెడు పరిణామాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా ఈ పోటీల్లో నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని నిషిత తృతీయ బహుమతి సాధించారు. ఈ మేరకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సదరు విద్యార్థినిని కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో అభినందించడమే కాకుండా బహుమతిని అందజేస్తూ గైడ్ టీచర్ జయపాల్‌ను సైతం కలెక్టర్ అభినందించడం జరిగింది.

# భూమిపై హక్కును హరించారు..

ప్రజాపక్షం/చెన్నూరు:జాయింట్ పట్టాలో హక్కుదారుడు బతికే ఉన్నా, అక్రమ మార్పులు చేశారు... మా భూమిని దోచేశారు" అంటూ కోటపల్లి మండలం పుల్లగాం గ్రామ భాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి తగిన సమాచారం లేకుండా, నిబంధనలను తుంగలో తొక్కుతూ రెవెన్యూ అధికారులు కాసుల కోసం కక్కుర్తి పడి భూమిపై హక్కులను హరించారని ఆరోపిస్తున్నారు. తాజాగా ఒక అధికారపార్టీ నేతతో చేతులు కలిపి అధికారులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో జాయింట్ పట్టాను అక్రమంగా మార్పు చేసిన వ్యవహారం వెలుగు చూసింది. సర్వే నెంబర్లు 167, 68/1, 68/2, 68/3/1, 68/3/2, 212/1, 212/2, 213/1, 213/2లో గల సుమారు 12 ఎకరాల భూమి దుర్గం రాజారాం, బంగారు, బానయ్య, మాంతయ్య పేరిట జాయింట్ పట్టాలో ఉండగా, ప్రస్తుత చట్టాల ప్రకారం జాయింట్ పట్టాను మార్పు చేయడం వీలుకానిది. అయినప్పటికీ, అధికారులు దుర్గం రాజారాంతో పాటు ఆయన వారసులకు తెలియజేయకుండానే దుర్గం శంకర్, రజినీకాంత్, అశోక్, కావిరి బాపు, మల్లక్క, లక్ష్మి పేర్లకు పట్టా మార్చారని భాదితులు తెలిపారు.ప్రతి రిజిస్ట్రేషన్‌కు ఓ రేటు ఉండే కోటపల్లి తహసీల్దార్ కార్యాలయంలో, ప్రయివేట్ దళాల ద్వారా భారీ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**దుర్గం సమ్మయ్య మాట్లాడుతూ..**

జాయింట్ పట్టాలో మా నాన్న దుర్గం రాజారాం పేరు మొదట ఉంది. ఆయన బతికే ఉన్నాడు. అయినా అక్రమార్గులతో చేతులు కలిపిన అధికారులు కనీస సమాచారం ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇతరుల పేర్లకు పట్టా మార్చారు. మేము తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి నిలదీయగా.. 'రాజీ చేసుకోండి' అంటున్నారు. మేము జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం. తప్పుడు పద్ధతుల్లో మార్చిన పట్టాలను రద్దు చేసి, బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో భాదితులైన దుర్గం సమ్మయ్య, మాంతయ్య, బానయ్య, బంగారు తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్టులో ఎసిబి అధికారుల దాడులు



ప్రజాపక్షం/పిట్లం(జుక్కల్):మద్నూర్ మండలంలో సలాబత్‌పూర్ అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులో ఏసీబీ అధికారులు బుధవారం రాత్రి నుండి గురువారం మధ్యాహ్నం వరకు దాడులు నిర్వహించారు. చెక్‌పోస్టులో పనిచేస్తున్న ఆర్టీఓ, అసిస్టెంట్లు తెలంగాణ నుండి ఇతర రాష్ట్రాలకు వెళ్ళే లారీల వద్ద భారీ మొత్తంలో అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు అధికారులు దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ చంద్రశేఖర్‌గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇక్కడ పనిచేస్తున్న అధికారులు ప్రైవేటు వ్యక్తులు ప్రతీ లారీ డ్రైవర్ వద్దకు వెళ్ళి 500ల నుండి 1000 రూపాయల వరకు వసూల్ చేస్తున్నట్లు తమ తనిఖీలో తేలిందన్నారు. దీంతో అధికారులు తమ జేబులు నింపుకుంటూ ప్రభుత్వానికి పన్నులు రాకుండా చేస్తున్నారన్నారు. ఘటనలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న స్థానిక అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చెక్‌పోస్టులో 91 వేల రూపాయల అవినీతి సొమ్మును స్వాదీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

# సైబర్ మోసానికి గురైన ఎడపల్లి వాసి

పిఎం కిసాన్ మెసేజ్ పేరుతో

రూ. 2.03లక్షలు మాయం



ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఇందూరు శంకర్ అనే రైతు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి తన ఖాతా నుంచి ఏకంగా రూ. 2.03లక్షలు పోగొట్టుకున్నారు. పీఎం కిసాన్ పథ కం పేరుతో వచ్చిన ఒక మేసేజ్‌ను క్లిక్ చేయడం ద్వారా ఈ మోసం జరిగినట్లు బాధితుడు గురువారం ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఇచ్చిన ఫి ర్యాదులో శంకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 23న పొలం పనులు చేసుకుంటుండగా ఆయనకు పీఎం కిసాన్ పథకానికి సంబంధించినదిగా భావించే ఒక మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్‌లోని లింక్ నుక్లిక్ చేయడంతో ఓటీపీలు రావడం ప్రారంభించాయి. ఈ క్రమంలో ఫోన్ నెట్ ఆఫ్ చేసుకొని ఉంచుకోగా సిమ్ బ్లాక్ అయ్యింది. అయితే జియో ఆఫీసుకు వెళ్లి పరిశీలింగా సిమ్ బ్లాక్ అయినట్లు తెలిసింది. దీంతో అనుమానం వచ్చి బాధితుడు మరుసటి రోజు బ్యాంకుకు వెళ్లి బ్యాలన్స్ పరిశీలించగా తనఖాతాలో డబ్బులు ఉన్నాయని ఆ మరుసటి రోజు ఆశ్చర్యకరంగా మొదట ఆయన ఖాతాలోకి రూ. 35వేలు జమ అయ్యాయి. దీంతో ఇది నిజమేనని ఆయన నమ్మారు. ఆ తరువాత రోజుల నుంచి మాత్రం విడతల వారిగా ఆయన ఖాతా నుంచి మొత్తం రూ. 2,03,000 అదృశ్యమయ్యాయి. దీంతో తాను మోసపోయానని గ్రహించిన శంకర్, ఈ ఘటనపై ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే అంతకుముందు మరో లక్ష రూపాయాలను తన కూతురు ఫీజు కట్టడం జరిగిందని బాధితుడు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇలాంటి సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ప్రభుత్వ పథకాల పేరుతో వచ్చే నకిలీ మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని కూడా వారు హెచ్చరించారు.

# సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అవగాహన



ప్రజాపక్షం/ఎడపల్లి:ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఎఎన్ఎం, ఆశాకార్యకర్తలతో మలేరియా, డెంగీ, ఫైలేరియా వ్యాధులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైద్య సిబ్బంది చేపట్టిన నివారణ, నిర్మూలన నియంత్రణ చర్యలతో వ్యాధులు తగ్గుముఖం పట్టాయని అన్నారు. మలేరియా డెంగ్యూ వ్యాధులు తీవ్రమైతే జరిగే పరిణామాలపై సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చపట్టాలని ఆదేశాలు ఉన్నాయని, గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ డెంగ్యూ, మలేరియా, జ్వరం లక్షణాలుఉన్న వారి వివరాలు సేకరించాలని వారిని ప్రత్యేక ఫార్మాట్‌లో నమోదు చేసి ఉన్నతాధికారులకు పంపాలన్నారు. ఎక్కడైతే అధిక కేసులు నమోదు అవుతాయో ఆ గ్రామంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి డెంగ్యూ, మలేరియాటెస్టులు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచన




ప్రజాపక్షం / ఆసిఫాబాద్:మాదక ద్రవ్యాల వాడకంతో నేర ప్రవర్తన పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ వాటి నుంచి దూరంగా ఉండాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యువ రాజ తెలిపారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన పాఠశాల, కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం వ్యక్తిని చెడు వ్యసనాలకు నెగ్గిస్తాయి. ఆపై నేరప్రవర్తన వైపు దారి తీస్తాయి. శారీరక, మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా విద్యార్థులు మంచినీటి వలె స్వచ్ఛంగా ఉండాలి. రోజూ యోగా, నడక, వ్యాయామం అలవాటు చేసుకోవాలి. ఆరోగ్యవంతమైన జీవనశైలి పాటిస్తే వ్యసనాలకు దూరంగా ఉండగలం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అంజనీ దేవి, టిఎస్‌డబ్ల్యూటిసి ప్రిన్సిపాల్ యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జులై 2న మంచిర్యాల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు...

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలను జూలై 2వ తేదీన మంచిర్యాల ఆర్యవైశ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై రెండవ తేదీన ఉదయం పది గంటల నుండి 12 గంటల వరకు నామినేషన్ల స్వీకరించి 3వ తేదీన ఉదయం పది గంటల నుండి 12 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, 6వ తేదీన ఉదయం పది గంటల నుండి 1 గంట వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అనంతరం సాయంత్రం మూడు గంటలకు ఓట్ల లెక్కింపు అనంతరం అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో పోటీ చేసే వారు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే ఓటింగ్‌లో పాల్గొని వారు కూడా ఆర్యవైశ్య మహాసభలో సభ్యత్వం ఉండాలని ఇప్పటి వరకు ఓటు హక్కుల వారు అర్హులని, మిగితా వారికి కూడా ఓటు హక్కు కల్పించేందుకు జూలై 1వ తేదీ వరకు ఆర్యవైశ్యులందరికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మంచిర్యాలలోని ఆర్యవైశ్యులంతా వినియోగించుకోవాలని కోరారు.

## సాహు మహారాజ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

బిసి భవన్‌లో జయంతి ఉత్సవాలు...

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : బిసి వర్గ ప్రజల ఆకాంక్షల సాధన కోసం సాహు మహారాజ్ స్ఫూర్తితో ఉద్యమించాలని బిసి సంఘాల నేతలు గురువారం ప్రకటించారు. స్థానిక బిసి భవన్‌లో జిల్లా బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఛత్రపతి సాహు మహారాజ్ 151 వ జయంతి సభలో బిసి నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిసి వర్గాలకు రిజర్వేషన్ల హక్కును మొదటిసారిగా 1902లో అందించిన బహుజన బాంధవుడు ఛత్రపతి సాహు మహారాజు అని వారు పేర్కొన్నారు. నాటి కొల్లాపూర్ సంస్థానపు రాజు అయిన సాహు మహారాజ్ భారత సామాజిక న్యాయ ఉద్యమానికి విలువైన సేవలు అందించారని తెలిపారు. బిసి ఉద్యమ మార్గదర్శులు మహాత్మాపూలే, సాహు మహారాజ్, మండల్ చూపిన బాటలో ఆత్మాభిమాన ఉద్యమాన్ని బిసిలు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 41 శాతం బిసి రిజర్వేషన్లను తక్షణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల నియోజకవర్గంలో బిసి రాజ్యాధికారాన్ని సాధించే చైతన్యం జిల్లాలోని ప్రజలలో రావాలని వారు పిలుపునిచ్చారు. బిసి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కునుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బిసి రాజ్యాధికార సమితి జిల్లా కార్యదర్శి,రిటైర్డు ఎంఇఒ శ్రీరామోజు కొండయ్య, సామాజిక ఉద్యమ నాయకుడు,తదితరులు పాల్గొన్నారు.